నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

- ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

దిశ, తెలంగాణబ్యూరో:

నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు డిమాండ్ చేశారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలొచ్చారని, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని శనివారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి క్రిమినల్ వేస్ట్ అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే యథారాజా.. తథా అధికారులు అన్న సామెత గుర్తుకొస్తుందన్నారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారని, ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారని, ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల కర్కశంగా వ్యవహరిస్తారా? అని ఆయన ప్రశ్నించారు.

నిరుద్యోగులను అవమానిస్తారా?

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీచేసి ఉంటే ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేది కాదన్నారు. పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీపడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అసభ్యంగా మాట్లాడిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

దక్షిణ కోస్తా రైల్వే
విశాఖపట్నం
Follow us on @SCoRailway
మా సమాచారం మరియు ప్రకటనల నవరణల కొరకు మా సైట్‌లో www.scor.indianrailways.gov.in చూడగలరు

ఇ-టెండరు ప్రకటన సం. 11-14/2026-27

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్వహణ), గుంటూరు వారు IREPS పోర్టల్ (www.ireps.gov.in) ద్వారా ఈ క్రింది ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం: 01 టెండర్ టైటిల్: GNT డివిజన్‌లోని DEN/వెస్ట్/GNT పరిధిలోని వివిధ స్టేషన్లలో సిబ్బంది క్వార్టర్ల కోసం నీటి సరఫరా సౌకర్యాలు మరియు డ్రైనేజీ ఏర్పాట్ల అభివృద్ధి, విద్యుత్ ఏర్పాట్లు టెండర్ రిఫరెన్స్ నెం: GNT.E.11.2026-27, తేది. 31.07.2026 సుమారు విలువ రూ.: 42,90,366-21, బయానా రూ.: 85,800-00 టెండర్ ఫారం ధర (తిరిగి చెల్లించబడనిది) రూ.: 0

క్ర.సం: 02 టెండర్ టైటిల్ : గుంటూరులోని డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో మొదటి అంతస్తు నిర్మాణం మరియు ఇతర అదనపు సౌకర్యాల ద్వారా అభివృద్ధి పనులు-విద్యుత్ ఏర్పాట్లు టెండర్ రిఫరెన్స్ నెం: GNT.E.12.2026-27, తేది.31.07.2026 సుమారు విలువ రూ.: 61,24,981-18 బయానా రూ.: 1,22,500-00, టెండర్ ఫారం ధర(తిరిగి చెల్లించబడనిది) రూ.: 0

క్ర.సం: 03 టెండర్ టైటిల్ : గుంటూరులో మహిళా RPF కోసం ఫర్నిచర్‌తో కూడిన 25 పడకల బ్యారక్‌ల నిర్మాణం-విద్యుత్ ఏర్పాట్లు టెండర్ రిఫరెన్స్ నెం: GNT.E.13.2026-27, తేది.06.08.2026 సుమారు విలువ రూ.: 36,15,339-09, బయానా రూ.: 72,300-00 టెండర్ ఫారం ధర(తిరిగి చెల్లించబడనిది) రూ.: 0

క్ర.సం: 04 టెండర్ టైటిల్: NLPD వద్ద సరుకు రవాణా తనిఖీ సౌకర్యాల మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు-విద్యుత్ ఏర్పాట్లు టెండర్ రిఫరెన్స్ నెం: GNT.E.14.2026-27, తేది.06.08.2026 సుమారు విలువ రూ.: 82,42,350-66, బయానా రూ.: 1,64,900-00, టెండర్ ఫారం ధర (తిరిగి చెల్లించబడనిది) రూ.: 0

క్రమ సంఖ్య 1 & 2 యొక్క ఇ-బిడ్ల ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేదీ మరియు సమయం: 24.08.2026, 15:30 గం.వరకు.
క్రమ సంఖ్య 3 & 4 యొక్క ఇ-బిడ్ల ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేదీ మరియు సమయం: 27.08.2026, 15:30 గంటల వరకు.

తదుపరి సమాచారం / సవరణలు www.ireps.gov.in అనే ఇ-పోర్టల్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంటూరు

ఇ-టెండరు ప్రకటన సం. 02/DRM/W/GNT

ఈ క్రింద పేర్కొన్న పనుల కోసం, 03.09.2026న 15:30 గంటల వరకు దిగువ సంతకందారు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం: 1 టెండర్ Id: 07 సీనియర్ DEN/DEN: సీనియర్ DEN/వెస్ట్ పని వివరణ: SW-I: ఘాట్ సెక్షన్‌లో మాన్‌సూన్ పెట్రోలింగ్, కీమ్యాన్ పెట్రోలింగ్ & ఫైర్ పెట్రోలింగ్‌కు సహాయకులను అందించడం, SW-II: చొరబాటు ప్రదేశాలలో సెక్యూరిటీ పెట్రోలింగ్ & రైల్ బారికేడింగ్, SW-III: సీనియర్ DEN/వెస్ట్/GNT సెక్షన్‌లో నీటితో నిండిన RUBలు, సున్నితమైన ప్రదేశాలలో 12 నెలల కాలానికి చలనరహిత వాచ్‌మెన్‌లను అందించడం (గమనిక: లేబర్ కోడ్‌ల ప్రకారం అన్ని మ్యాన్ పవర్ సప్లై ఐటమ్ లకు EPF, ESI మొదలైనవి వర్తిస్తాయి) సుమారు విలువ: రూ. 2,19,68,827/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 4,39,400/-

క్ర.సం: 2 టెండర్ ID: 08 Sr DEN/DEN: Sr DEN/West పని వివరణ: Sr.DEN/West/GNT పరిధిలోని P.Way ఆస్తుల అభివృద్ధి పనులు. సుమారు విలువ (రూ.): రూ. 2,28,13,610/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 4,56,300/-

1. ఆన్‌లైన్ ద్వారా ఇ-బిడ్స్ సమర్పించడానికి చివరి తేదీ 03.09.2026న 15:30 గంటల వరకు ఉంటుంది. సవివర సమాచారం కోసం www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.
2. పేపేని తదుపరి సమాచారం లేదా సవరణలు www.ireps.gov.in ఇ-పోర్టల్ ద్వారా తెలియజేయబడతాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు)/గుంటూరు

ప్రకటన సం. eT-SrDME-VSKP-007-2026

భారత రాష్ట్రపతి తరపున విశాఖపట్నంలోని సౌత్ కోస్ట్ రైల్వేకు చెందిన DRM (మెకానికల్) క్రింది పనుల కోసం టెండర్ దారుల నుండి https://www.ireps.gov.in వెబ్‌సైట్ వద్ద 'సింగిల్ ప్యాకెట్ విధానం'లో ఇ-బిడ్లను ఆహ్వానిస్తున్నారు.

1 పని పేరు: విశాఖపట్నం డివిజన్‌లోని ప్రస్తుతం ఉన్న సింగిల్ పైప్ వ్యాగన్లలో ట్విన్ పైప్ ఎయిర్ బ్రేక్ సిస్టమును అమర్చడం (కాలపరిమితి: 12 నెలలు) 2 పనికి సుమారు వ్యయం: రూ. 1,45,35,836/-, 3 టెండర్ డాక్యుమెంట్ ధర: రూ. 0.00, 4 బయానా (డిపాజిట్): రూ. 2,90,700/-, 5 పని పూర్తి చేయడానికి పట్టే కాలం: 12 నెలలు 6 టెండర్ ముగింపు తేదీ & సమయం: 28.08.2026, 15:00 గంటలు. 7 ఇ-టెండర్లకు సంబంధించి పోస్ట్/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా సమర్పించే మాన్యువల్ ఆఫర్లు (సంస్థ లెటర్ హెడ్‌పై సమర్పించినా లేదా నిర్ణీత సమయానికి అందినప్పటికీ) స్వీకరించబడవు. అటువంటి మాన్యువల్ ఆఫర్లు ఏవైనా ఉంటే, వాటిని ఎటువంటి పరిశీలన లేకుండానే తిరస్కరించడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఇ-టెండర్‌కు సంబంధించిన ఇ-టెండరు డాక్యుమెంట్లతో సహా పూర్తి సమాచారం https://www.ireps.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

గమనిక: ఈ టెండర్‌కు సంబంధించి జారీ చేయబడిన ఏవైనా మార్పులు/సవరణలను గమనించడానికి, టెండర్ ముగింపు తేదీకి 15 రోజుల ముందుగా కాబోయే టెండరుదారులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించాలని సూచించడమైనది. https://www.ireps.gov.in

డివిజనల్ రైల్వే మేనేజర్ (మెకానికల్), విశాఖపట్నం

ఇ-టెండరు ప్రకటన సం. 18-2026
తేది: 06-08-2026

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ కో-ఆర్డినేషన్/ గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను కోరుచున్నారు.

క్ర.సం: 1 టెండర్ నం.: Engg-GTL-South-2137 పని వివరణ: గుంతకల్లు డివిజన్: Sr.DEN/South పరిధి: GDRRU సెక్షన్ (UP/DN/SL): ట్రాక్ సంబంధిత వివిధ పనులు (భద్రతకు సంబంధించిన ట్రాక్ నిర్వహణ పనులు మినహాయించి). వీటిలో P.Way తాత్కాలిక పునరుద్ధరణ (casual renewal) సామగ్రి రవాణా, ఇన్సర్ట్‌ల రీకండిషనింగ్, ఫార్మేషన్ మరియు వాలుల (slopes) వద్ద పడిపోయిన చెట్ల తొలగింపు, ట్యాంపింగ్ పూర్వ మరియు తదుపరి పనులు, అలాగే ADEN/RU సబ్‌డివిజన్ పరిధిలోని SSE/P.Way/VKI & RU సెక్షన్లలో ఇతర చిన్నపాటి పనులు ఉంటాయి. ప్రకటిత విలువ (రూ.): 1,50,09,501.84; బయానా (రూ.): 3,00,200.00.

క్ర.సం.: 2 టెండర్ నం.: Engg-GTL-South 2138 పని వివరణ: గుంతకల్లు డివిజన్: Sr.DEN/South పరిధి: RU-GY సెక్షన్ (UP/DN/SL): ట్రాక్ సంబంధిత వివిధ పనులు (భద్రతకు సంబంధించిన ట్రాక్ నిర్వహణ పనులు మినహాయించి). వీటిలో P.Way తాత్కాలిక పునరుద్ధరణ (casual renewal) సామగ్రి రవాణా, ఇన్సర్ట్‌ల రీకండిషనింగ్, ఫార్మేషన్ మరియు వాలుల (slopes) వద్ద పడిపోయిన చెట్ల తొలగింపు/ప్రీ మరియు పోస్ట్ ట్యాంపింగ్ పనులు మరియు ఇతర చిన్నపాటి పనులు (ADEN/RJP సబ్-డివిజన్ పరిధిలోని SSE/P.Way/KOU & NRE సెక్షన్లలో) ఉన్నాయి. ప్రకటిత విలువ (రూ.): 1,45,82,527.92 , బయానా(రూ.): 2,91,700.00

క్ర.సం.: 3 టెండర్ నం.: Engg-GTL-South-2139 పని వివరణ: గుంతకల్లు డివిజన్: Sr.DEN/South పరిధి: RU-GY సెక్షన్ (UP/DN/SL): ట్రాక్ సంబంధిత వివిధ పనులు (భద్రతకు సంబంధించిన ట్రాక్ నిర్వహణ పనులు మినహాయించి). వీటిలో P.Way తాత్కాలిక పునరుద్ధరణ (casual renewal) సామగ్రి రవాణా, ఇన్సర్ట్‌ల రీకండిషనింగ్, ఫార్మేషన్ మరియు వాలుల (slopes) వద్ద పడిపోయిన చెట్ల తొలగింపు, ట్యాంపింగ్ (tamping) కు ముందు మరియు తర్వాతి పనులు, అలాగే ADEN/HX సబ్-డివిజన్ పరిధిలోని SSE/P.Way/HX, YA & JMDG సెక్షన్లలోని ఇతర చిన్నపాటి పనులు ఉన్నాయి. ప్రకటిత విలువ (రూ.): 1,92,14,785.7 బయానా (రూ.): 3,84,300.00

క్ర.సం.: 4 టెండర్ నం.: Engg-GTL-North-2140 పని వివరణ: గుంతకల్లు డివిజన్ :: DEN/North పరిధి: GY-WD, KLU-GTL & BAY-GTL సెక్షన్లు (UP/DN): ADEN/North సబ్-డివిజన్ల పరిధిలోని SSE/P.Way/BG/GTL, Central/GTL మరియు BAY సెక్షన్లలో స్టేషన్ యార్డ్ లైన్లతో సహా భద్రతకు సంబంధించిన ట్రాక్ నిర్వహణ పనులు. ప్రకటిత విలువ (రూ.): 1,73,05,465.79 బయానా (రూ.): 3,46,100.00

క్ర.సం.: 5 టెండర్ నం.: Engg-GTL-North-2141 పని వివరణ: గుంతకల్లు డివిజన్: DEN/North పరిధి: GYWD సెక్షన్ (UP/DN): ADEN/AD సబ్-డివిజన్‌లోని SSE/P.Way/AD మరియు MALM సెక్షన్లలో స్టేషన్ యార్డ్ లైన్లతో సహా భద్రతకు సంబంధించిన ట్రాక్ నిర్వహణ పనులు. ప్రకటిత విలువ (రూ.): 1,66,52,022.89 బయానా(రూ.): 3,33,100.00

ముగింపు తేదీ మరియు సమయం: 01/09/2026న 15:00 గంటలకు

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం http://ireps.gov.in లో లాగిన్ అవ్వండి; ఏవైనా సవరణలు ఉంటే అవి ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/గుంతకల్

SCoR-A170

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in ను దర్శించండి.

హిల్ట్ పాలసీని రద్దుచేస్తాం

- మేం అధికారంలోకి రాగానే చర్యలు
- నిషేధిత జాబితాలో 1.2 కోట్ల ఎకరాలా?
- పెద్దలకు దోచిపెట్టడమే హైడ్రా పని
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దిశ, తెలంగాణ బ్యూరో:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దండుకునేందుకు హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని, తాము అధికారంలోకి రాగానే రద్దుచేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ప్రకటించారు. ఇదే విషయం గురించి ప్రతి పారిశ్రామిక ఆర్గనైజేషన్‌కు లేఖలు రాస్తామని తెలిపారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడారు. హైదరాబాద్‌లోని 10వేల ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న రూ.ఐదులక్షల కోట్ల స్కామ్‌పై రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామన్నారు. హిల్ట్ పాలసీ ద్వారా ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటున్నదో ప్రజలకు తెలియజేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రజల విలువైన ఆస్తిని కాపాడతామని ఆయన ప్రకటించారు.

కేవలం 16లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉంటే దాన్ని 1.2 కోట్ల ఎకరాలకు పెంచి ప్రైవేట్ వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి గజదొంగ, పొంగులేటి చిన్నదొంగ మాదిరి ఇద్దరూ కలిసి తోడుదొంగలై ప్రజల సొమ్మును కాజేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

నీటి హక్కులకు భంగం కలిగితే ఉద్యమం

నదీజలాల విషయంలో తెలంగాణ హక్కులకు భంగం కలిగితే జల ఉద్యమం తప్పదని కేటీఆర్ తేల్చిచెప్పారు. జీఆర్ఎంబీ మీటింగ్ అజెండాను ఒప్పుకున్నారా, ఈ సమావేశానికి హాజరవుతారా, తెలంగాణ ప్రజల తరఫున ఏం చెబుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. నదీ జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగిం చేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. తెలంగాణ వ్యతిరేకి అయిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకోవడమే సిగ్గుమాలిన చర్య అన్నారు. చంద్రబాబు చెప్పినట్టు రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ క్షుద్ర రాజకీయాలు

'యాగాలు చేస్తే తప్పులేదు. యాగాలతో పాటు ముఖ్యమంత్రి తన బాధ్యతలు నిర్వర్తించాలి. ప్రజల కష్టాలను పట్టించుకోవాలి. క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్రరాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్. హరీశ్ రావు గుడికి పోతే తప్పా? ప్రభుత్వ అధికారులపైన నమ్మకం లేదు. ఆర్మీని రంగంలోకి దించుతామని హైకోర్టు ఘాటుగా ఎప్పుడూ చెప్పలేదు. హైకోర్టు వ్యాఖ్యలు సీఎం అసమర్థత, వైఫల్యానికి నిదర్శనం.' అని కేటీఆర్ పేర్కొన్నారు. పేదలను కొట్టి పెద్దవాళ్లకు దోచిపెట్టడమే హైడ్రా పని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి జీవో 58ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టానైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు.

బతుకమ్మ సంబరాలకు రండి

- కేటీఆర్‌కు యూఏఈ ప్రతినిధుల ఆహ్వానం

దిశ, తెలంగాణ బ్యూరో:

యూఏఈలో నిర్వహించే బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆహ్వానించారు. శనివారం నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఆయనను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను విడుదల చేశారు. 16 ఏళ్లుగా యూఏఈలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని ప్రతినిధులు తెలిపారు. ఈసారి అక్టోబర్ 11న దుబాయ్‌లోని అల్ అహిలి స్పోర్ట్స్ క్లబ్ లో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలకు రావాలని కేటీఆర్‌ను కోరారు. ఈటీసీఏ ప్రతినిధులను ఆయన అభినందించారు.

పెద్ది ఫ్యామిలీకి రూ.2.25 కోట్లు

- మాజీ సీఎం కేసీఆర్ భారీ సాయం
- నేడు నల్లబెల్లికి బీఆర్ఎస్ అధినేత

దిశ, తెలంగాణ బ్యూరో:

అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన నర్సంపేట మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చేయనున్నారు. పార్టీ ముఖ్యనేతలు, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సుదర్శన్ రెడ్డికి కూతురు, కుమారుడు ఉన్నారు. వారి పేరుమీద చెరో కోటి రూపాయలు డిపాజిట్ చేయనున్నారు. అలాగే వృద్ధాప్యంలో ఉన్న సుదర్శన్ రెడ్డి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం రూ.25 లక్షలు ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. అంతేకాకుండా పిల్లల చదువులు, ఇతర విషయాల్లోనూ పార్టీ అండగా ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

నేడు నర్సంపేటకు కేసీఆర్

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి వెళ్లనున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లిలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ స్థాపించినప్పటి నుంచి నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ కోసం కృషిచేస్తూ తన ముఖ్య అనుచరుడిగా కొనసాగిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో కేసీఆర్ విషాదంలో ఉన్నారు. తన ఆప్తుడి కుటుంబసభ్యులను పరామర్శించేందుకు నల్లబెల్లికి వెళ్లనున్నారు.

పథకాలు ఉచితాలు కాదు

- హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఆందోళనకరం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

దిశ, తెలంగాణ బ్యూరో :

ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్, పెన్షన్లు, విద్య, వైద్యం, గృహ, ఉపాధి, రైతు సహాయం తదితర సంక్షేమ పథకాలు ఉచితాలు కాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు రాయితీలు, రుణమాఫీలు చేస్తున్నా.. వాటిని విస్మరించి, పేదలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఉచితాలపై హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరమని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేదప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, సామాజిక అసమానతలను తగ్గించడానికి ప్రజాధనాన్ని వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందనన్నారు. ఉచిత పథకాల వల్ల ప్రజలు పనులకు వెళ్లడం లేదని, వ్యవసాయ కూలీలు అందుబాటులో లేరని చేసే వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించడమేనని స్పష్టం చేశారు. సంపన్నులకు, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న భారీ పన్ను రాయితీలు, ప్రభుత్వ భూముల కేటాయింపులు, ప్రాజెక్టుల్లో జరిగే దుబారా, అవినీతి వంటి అంశాలను పరిశీలించాలని హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ కోరారు.

నిరంజన్‌రెడ్డిది అవివేకం

- నీళ్ల వాస్తవాలు తెలుసుకోవాలి : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

దిశ, తెలంగాణ బ్యూరో:

రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, కృష్ణానదికి వరదలు వస్తున్నా ప్రభుత్వం నీటిని వినియోగించుకోవడం లేదని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బట్ట కాల్చి మీద వేయడం తప్ప అందులో నిజం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. నీటి పారుదల వ్యవస్థలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండానే రాజకీయ ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడటం అవివేకానికి నిదర్శనమని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. మోటార్లు ఆన్ చేయలేదు నీళ్లు ఇవ్వడం లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటివరకు శ్రీశైలం నుంచి 2.7 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని, ఎల్లూరు రిజర్వాయర్ సామర్థ్యం 0.355 టీఎంసీలు కాగా, 0.34 టీఎంసీల నీళ్లు ఉన్నాయన్నారు. సింగోటం సామర్థ్యం 0.55 టీఎంసీలు కాగా 0.40 టీఎంసీల నీరు ఉందని పేర్కొన్నారు. జొన్నలబొగుడ రిజర్వాయర్ సామర్థ్యం 2.14 టీఎంసీలు కాగా, ప్రస్తుత 1.753. టీఎంసీలు ఉందన్నారు. 29 ప్యాకేజీ కల్వకుర్తి ఎడమ కాల్వ ద్వారా 2,100 క్యూసెక్కుల నీటిని ఈనెల 8న విడుదల చేశామని తెలిపారు. గుడిపల్లిగట్టు రిజర్వాయర్ సామర్థ్యం 0.62టీఎంసీలు కాగా, ప్రస్తుతం 0.42టీఎంసీల నీరు ఉందని చెప్పారు. ఈనెల 7న అన్ని కాల్వలకు సాగునీటిని విడుదల చేశామని, ఈనెల 8న ఉదయం గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేట్లుఎత్తి సాగునీటిని కాల్వలకు విడుదల చేశామని మేఘారెడ్డి వెల్లడించారు.

ఇదేనా మొహబ్బత్ కీ దుకాణ్?

- నిరుద్యోగులపై లాఠీచార్జ్ బాధాకరం
- బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్.రాంచందర్ రావు

మాట్లాడుతున్న బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్‌రావు

దిశ, తెలంగాణ బ్యూరో:

సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో హైడ్రా ఉద్యోగాల నియామకం కోసం తరలివచ్చిన నిరుద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ అంటే ఇదేనా? అని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. హైడ్రాలో కేవలం 150 ఉద్యోగ ఖాళీల ప్రకటన రాగానే వేలాది మంది నిరుద్యోగులు సరూర్ నగర్ స్టేడియానికి పరుగులు తీశారని తెలిపారు. ఉపాధి దొరక్క కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల తెలంగాణ యువత అనుభవిస్తున్న నైరాశ్యానికి సజీవ సాక్ష్యమన్నారు. అధికారపీఠం ఎక్కడానికి ఏ యువత ఆకాంక్షలు, కలలను వాడుకున్నారో అదే యువతను విస్మరించడం సిగ్గు చేటని రాంచందర్ రావు అన్నారు.

అక్రమ ఓట్లను అడ్డుకోవాలి

ఎస్ఐఆర్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని ఎన్.రాంచందర్ రావు మండిపడ్డారు. ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పేరుతో రోహింగ్యాలు, బంగ్లాదేశీయులకు ఓటుహక్కు కల్పించే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో బీజేపీ నిర్వహించిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో మాట్లాడారు. జీహెచ్ఎంసీ, స్థానిక, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఇదే ఓటరు జాబితా ప్రామాణికమని పేర్కొన్నారు. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు ప్రక్రియ చేపట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

సంఘటన్ చైర్మన్‌గా గంప వేణుగోపాల్

దిశ, తెలంగాణ బ్యూరో:

సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నేత గంప వేణుగోపాల్, సేఫ్ ఎన్వీరాన్ మెంట్, సోషల్ జస్టిస్ కమిటీ చైర్ పర్సన్ గా పార్టీ సీనియర్ నేత నేరెళ్ల శారదను నియమిస్తూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా గంప వేణుగోపాల్ మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నిర్మాణం, క్రమశిక్షణ, క్షేత్రస్థాయి అమలును బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు.

దిశ DISHA ..towards truth
దిశ దినపత్రికలో ప్రకటనలను ఇవ్వదలిచిన వారు సంప్రదించండి
వివాహ, జన్మదిన, పదవీ విరమణ, శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి, మొదలగు
79958 66670
marketing@dishadaily.com

UNIPRO Technologies Limited
503బి, 5వ అంతస్తు, మహేశ్వరి ఛాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, ఫోన్: +919494351116 www.uniprolimted.com., email: info@uniprolimited.com
CIN:L72200TG1985PLC005615: GST:36AAACU5103F2ZQ,BSE CODE:540189

జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని స్వతంత్ర ఆర్థిక ఫలితాలు

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్య